క్లుప్తంగా

ముక్కామలలో సామూహిక సీమంతాలు



గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

పెరవలి: తల్లి పాలలో రోగ నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోగా విధిగా తల్లిపాలు ఇవ్వాలని సీడీపీఓ డి.శ్రీలక్ష్మి అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని ముక్కామల గ్రామంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి లోపాలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. అనంతరం 18 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు వేండ్ర శ్రీనువాస్, గండేపల్లి రామకృష్ణ, సర్పంచ్ కేతా త్రిమూర్తులు, సొసైటీ అధ్యక్షుడు వేండ్ర ఏసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజలతోనే..



దేవరపల్లి మండలం సంగాయగూడెం జగనన్న కాలనీని సందర్శిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు (ఫైల్)



దేవరపల్లిలో లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తలారి (ఫైల్)

- సమస్య ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షం
- అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం
- అదే గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పనితీరు
- నేడు ఆయన జన్మదినం సందర్భంగా..

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గ ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ముందుకు సాగుతున్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరిస్తున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకూ దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చే ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తారు. వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు. కష్టాల్లో ఉన్న పేదలకు తన వంతు సాయం చేసి అండగా ఉంటున్నారు. ప్రతి వారం తన క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షలు జరుపుతున్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్యే తలారి ప్రథమ స్థానంలో నిలిచారు.

రూ.2,500 కోట్ల సంక్షేమ పథకాలు

నాలుగు మండలాల్లో గత నాలుగున్నర ఏళ్లలో సుమారు రూ.2500 కోట్ల విలువైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారు. అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, రైతు భరోసా, పెట్టుబడి సాయం, పింఛన్లు, కాపు నేస్తం, ఆసరా, పంటల బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. సుమారు 48 వేల మంది అవ్వా తాత లకు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతి నెలా రూ.12.14 కోట్ల మొత్తాన్ని పింఛన్లుగా అందిస్తున్నారు.

రూ.500 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు

నియోజకవర్గంలో రూ.500 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మించారు. రూ.300 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్లు, రూ.200 కోట్ల వ్యయంతో సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేశారు. మరో రూ.52 కోట్ల వ్యయంతో గ్రామ సచివాలయ, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్ల భవనాలు నిర్మించారు. దళిత వాడల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. రూ.100 కోట్ల ఉపాధి హామీ నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. రూ. 80 లక్షల వ్యయంతో గోపాలపురంలో వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ను నిర్మించారు.

200 మంచి నీటి బోర్ల నిర్మాణం

గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని దేవరపల్లి, నల్లజర్ల, గోపాలపురం, ద్వారకాతిరుమల మండలాల్లో 200 మంచినీటి బోర్లు వేసి ప్రజల దాహార్తి తీర్చారు. దాతల సహకారంతో పది గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జలకళ పథకం కింద 380 మంది సన్న చిన్నకారు రైతుల పొలాల్లో వ్యవసాయ బోర్లు వేయించారు. బోర్లకు ఉచితంగా విద్యుత్తు కనెక్షన్లు మంజూరు చేశారు.

అగ్నిమాపక కేంద్రం మంజూరు

దాదాపు 40 ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తు న్న అగ్నిమాపక కేంద్రాన్ని సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మంజూరు చేయించారు. దీని వల్ల నాలుగు మండలాల ప్రజలకు మేలు జరుగుతుంది.

పేదలకు రూ.556 ఎకరాల పంపిణీ



తలారి వెంకట్రావు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నల్లజర్ల మండలం పుల్లపాడు, దూబచర్ల ప్రాంతాల్లో దీర్ఘకాలంగా పేదల సాగుచేసుకుంటున్న భూమిని పరిశ్రమల హబ్ ఏర్పాటు పేరుతో లాక్కొని ఏపీఐఐసీకి అప్పగించారు. దీంతో సుమారు 350 మంది పేద రైతులు ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్యే తలారి ఈ సమస్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. ఆ భూములనే ఏపీఐఐసీ నుంచి తొలగించి రైతులకు అందజేసి రైతుల పేరున ఆన్‌లైన్ చేయించారు. రైతు భరోసా మంజూరు చేయించారు.

20 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు

నియోజకవర్గంలో 20 వేల మంది పేదలకు ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేశారు. 12 వేల మంది లబ్ధిదారులకు జగనన్న లే అవుట్లలో గృహాలు మంజూరు చేశారు. సొంత స్థలాలున్న పేదలకు 5,500 గృహాలకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు.

విద్యుత్తు వాడకందారులు ఆధార్ లింకేజీ చేయించుకోవాలి

గోపాలపురం: విద్యుత్తు వినియోగదారులు తమ సర్వీసులను ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేసుకోవాలని ట్రాన్స్‌కో గోపాలపురం ఏడీఈ పి.శివశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇల్లు లేదా వ్యాపార స్థలంలో ఉన్న విద్యుత్తు సర్వీసులను ఆ ఇంటి యజమాని, వ్యాపారసంస్థ నిర్వాహకుడి ఆధార్ కార్డు నంబర్‌తో విద్యుత్తు సర్వీసు నెంబరును అను సంధానం చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం గోపాలపురంలోని విద్యుత్తు శాఖ కార్యాలయం, లేదా లైన్‌మన్, బిల్లు కలెక్టర్లకు గాని సర్వీసుదారులు తమ ఆధార్ కార్డు నంబర్ అందజేయాలని సూచించారు.

అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు

నల్లజర్ల: అక్టోబరు 2 నుంచి నవంబర్ 8 వరకూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంఈఓ వై.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గ్రామీణుల్లో క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో వంటి వాటితో పాటు ఇతర సంప్రదాయ ఆటల పోటీలను కూడా నిర్వహిస్తారన్నారు. 15 ఏళ్ల వయసు నిండిన యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ప్రభుత్వోద్యోగులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ పోటీల్లో పాల్గొనరాదన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు జరుగుతాయని ఎంఈఓ చెప్పారు. అక్టోబర్ 2 నుంచి 7 వరకూ గ్రామస్థాయిలోను, 10 నుంచి 19 వరకూ మండల స్థాయిలోను, 22 నుంచి 25 వరకూ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలోను అక్టోబర్ 28 నుంచి 31 వరకు జిల్లా స్థాయిలోను, నవంబర్ 4 నుంచి 7 వరకూ రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

- కలెక్టర్ కె.మాధవీలత
- కాపవరం కాలనీలో గృహ నిర్మాణాల పరిశీలన
- నిర్మాణం పూర్తయితే ఉచితంగా విద్యుత్తు కనెక్షన్
- కాలనీని వర్చువల్‌గా ప్రారంభించనున్న సీఎం జగన్



కాపవరం జగనన్న కాలనీలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ మాధవీలత

కొవ్వూరు: జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత అన్నారు. కొవ్వూరు మండలం కాపవరం జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను శనివారం అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన ప్రతి ఇంటికీ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు కనెక్షన్ అందిస్తోందన్నారు. ప్రతి ఇంటి వద్దా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్లకు తెల్ల రంగు వేయాలని గృహ నిర్మాణ అధికారులను ఆమె ఆదేశించారు. గ్రామ వలంటీర్ పి.రేవతి ఇంటిని కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్‌కు హారతి పట్టి స్వాగతం పలికారు. కాపవరం లే అవుట్‌లో 302 ప్లాట్లకు గాను తొలి దశలో 209 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారని కలెక్టర్ చెప్పారు. వాటిలో ఇప్పటికే 94 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, బీబీఎల్ దశలో 55, బీఎల్ దశలో 53, లెంటల్ స్థాయిలో నాలుగు, శ్లాబ్ దశలో మూడు ఇళ్లు ఉన్నాయన్నారు. ఈ కాలనీలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 194 మంది మహిళలకు రూ.35 వేల చొప్పున బ్యాంకు రుణాలు మంజూరు చేశామన్నారు. కాలనీలో అంతర్గత రహదారులకు రూ.9.90 లక్షలు, నీటి వసతికి రూ.30 లక్షలు ఖర్చు చేసినట్టు కలెక్టర్ వెల్లడించారు. పూర్తయిన ఇళ్లను డ్రోన్ కెమెరాలతో ఫొటోలు, వీడియోలు తీయించాలని అధికారులకు సూచించారు.

నిర్మాణాలు చేపట్టండి

అనంతరం కలెక్టర్ మాధవీలత కొద్దిసేపు లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణం పూర్తయిన మేరకు ఎప్పటికపుడు దశల వారీగా బిల్లులు చెల్లిస్తున్నందున లబ్ధిదారులు స్వచ్ఛందంగా ముందుకి వచ్చి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. కాపవరం లేఅవుట్‌లో నిర్మాణంలో ఉన్న ఆర్చ్‌లను కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో ఈ కాలనీ ప్రారంభోత్సవంలో పాల్గొంటారని ఆమె చెప్పారు. జిల్లా గృహ నిర్మాణాధికారి జి.పరశురామ్, కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాపవరం సర్పంచ్ సుంకర పద్మిని, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఈఈ టి.శేఖర్‌బాబు, ఏఈలు కేఎస్ చక్రవర్తి, ఎస్.చాంబర్లీన్, ఎంపీడీవో కె.సుశీల, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

కొవ్వూరు నుంచి పంచభూత లింగ యాత్రా బస్సు

కొవ్వూరు: పంచభూత లింగ సహిత రామేశ్వరం ఏడు రోజుల ప్రత్యేక బస్సు శనివారం కొవ్వూరు ఆర్టీసీ డిపో నుంచి బయల్దేరింది. భక్తుల సౌకర్యార్థం ప్రతి నెలా పంచ భూత లింగ యాత్ర, నవశైవ క్షేత్ర దర్శిని యాత్రా బస్సు సర్వీసులను నడుపుతున్నట్టు డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్ తెలిపారు. శబరి మలై యాత్రకు డిపో నుంచి ఐదు బస్సులను పంపించామన్నారు.శబరిమలై బస్సుల్లో పూర్తిగా సీట్లు నిండిపోయిన తర్వత ఏడుగుర్ని ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామన్నారు.అంతేగాకుండా ఐదు రోజుల యాత్రకు బస్సు బుక్ చేసుకున్నట్టయితే గురుస్వామికి రూ.2 వేల నగదు బహుమతి అందజేస్తామన్నారు.

27న కోటసత్తెమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

నిడదవోలు రూరల్: మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలోని కోట సత్తెమ్మ వారి ఆలయ హుండీని ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు తెరిచి లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం(శివ) శనివారం తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారుల సమక్షంలో హుండీని తెరుస్తామని చెప్పారు.

పశివేదలలో ఆభరణాల చోరీ

కొవ్వూరు: మండలంలోని పశివేదల గ్రామంలో చోరీ జరిగింది. ఈ గ్రామానికి చెందిన చందక రోహిణి అనే మహిళ ఇంట్లోని మూడు కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ జి.సతీష్ తెలిపారు. శనివారం ఉదయం కూలి పని నిమిత్తం ఆమె బయటకు వెళ్లగా బీరువాలో ఉన్న మూడు కాసుల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మధ్యాహ్నం ఆమె ఇంటికి వచ్చి చూసుకునే సరికి బీరువాలో భద్రపరిచిన ఆభరణాలు చోరీ గురైనట్టు రోహిణి గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

100 పడకల ఆసుపత్రికి అంబేడ్కర్ పేరు పెట్టాలి

నిడదవోలు: నిడదవోలులో కొత్తగా నిర్మించే 100 పడకల ప్రభుత్వాసుపత్రికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జువ్వల రాంబాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16న నిడదవోలు విచ్చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. సీపీఎం, సీఐటీయూ, దళిత ప్రజా సంఘాలు, పట్టణ ప్రజల సంక్షేమ సంఘాల తరుపున సీఎం జగన్‌కు, స్థానిక ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ నాయకులు

కొవ్వూరు: న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకుని రావాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి డిమాండ్ చేశారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల న్యాయవాదులపై దాడులు, హత్యలు పెరిగాయన్నారు. వాటిని అరికట్టడానికి పటిష్టమైన చట్టాన్ని తీసుకుని రావాలన్నారు.ఈ చట్టం కోసం ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ నిరంతరం పోరాటం చే స్తోందని ఆయనన్నారు. రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లకు నూతన భవనాలను నిర్మించాలన్నారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. కోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయించాలన్నారు. కొవ్వూరు శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా డి.చెంచయ్య, ఉపాధ్యక్షుడిగా వల్లభశెట్టి సురేష్, కార్యదర్శిగా పీవీపీ లక్ష్మి, కోశాధికారిగా వీఆర్‌వీ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ కొరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





జన్మదిన శుభాకాంక్షలు






మాకు అత్యంత ఆత్మీయులు,
పిలిస్తే పలికే వ్యక్తి, మంచి మనసున్న మారాజు,
గోపాలపురం నియోజకవర్గ
అభివృద్ధి ప్రధాత, మా శాసనసభ్యులు
శ్రీ తలారి వెంకట్రావు గార్కి
జన్మదిన శుభాకాంక్షలు

ప్రతాపనేని శ్రీనివాస్ (వాసు)
వైసిపి ద్వారకా తిరుమల మండల కన్వీనర్



శ్రీ తలారి వెంకట్రావు గారు
గోపాలపురం శాసనసభ్యులు

ద్వారకా తిరుమల మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు

ఆకురాతి ధానేశ్వరరావు సర్పంచ్, రామసింగవరం	**ఉప్పల నాగసత్య మునేశ్వరరావు** ఉపసర్పంచ్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, రామసింగవరం	**మానికల లవరాజు** ఎం.పి.టి.సి : రామసింగవరం
పుల్లా శ్రీను పంచాయితీ వార్డు సభ్యులు, గొడుగుపేట	**మటపర్తి పుల్లారావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ఐ.ఎస్.జగన్నాథపురం	**పసుపులేటి సాయిబాబా** వైసిపి నాయకులు, ఐ.ఎస్.జగన్నాథపురం
దాకారపు బంగారమ్మ సర్పంచ్, ఐ.ఎస్.రాఘవాపురం	**బలే నారాయణరావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ఐ.ఎస్.రాఘవాపురం	**దాకారపు అగ్గియ్య** వైసిపి నాయకులు, ఐ.ఎస్.రాఘవాపురం
కస్సే శ్రీహరిరావు సర్పంచ్ : జి.కొత్తపల్లి	**దాసరి ఏసురత్నం** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, జి.కొత్తపల్లి	**రేగంటి వెంకటేశ్వరరావు** వైసిపి నాయకులు, జి.కొత్తపల్లి
తోటకూర నాగేశ్వరరావు వైసిపి గ్రామ కమిటీ కార్యదర్శి, జి.కొత్తపల్లి	**మానికల వెంకటేశ్వరరావు** యాదవ సంఘం మండల అధ్యక్షులు, జి.కొత్తపల్లి	**దొప్పసాని రాంబాబు** గోపాలపురం ఏఎంసీ డైరెక్టర్, రాజుపాలెం
దొప్పసాని రాధాకృష్ణ వైసిపి నాయకులు, రాజుపాలెం	**ఎర్రగొల్ల రజని మాధవ** సర్పంచ్ : తిమ్మాపురం	**కొత్తపల్లి కుమారి వెంకన్న** ఉపసర్పంచ్ : తిమ్మాపురం
ఆచంట రాకేష్ వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, తిమ్మాపురం	**ముళ్ళపూడి రాంబాబు** సచివాలయ కన్వీనర్, తిమ్మాపురం	**మురుగుల దుర్గారావు** సచివాలయ కన్వీనర్, తిమ్మాపురం
ఘంటా శేఖర్ వైసిపి మండల కార్యదర్శి, తిమ్మాపురం	**బోళ్ల శ్రీనివాసరావు** వైసిపి నాయకులు, తిమ్మాపురం	**అచ్యుత ఏసుబాబు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ద్వారకా తిరుమల
అంబటి గాంధి గోపాలపురం ఏఎంసీ డైరెక్టర్, ద్వారకా తిరుమల	**పెద్దిరెడ్డి నాగేశ్వరరావు** వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్, ద్వారకా తిరుమల	**తేలు వెంకటేశ్వరరావు** వైసిపి నాయకులు, ద్వారకా తిరుమల
బొండాడ సాత్యకిరావు వైసిపి నాయకులు, ద్వారకా తిరుమల	**దూలపల్లి ప్రసాద్** పంచాయితీ వార్డు సభ్యులు, ద్వారకా తిరుమల	**సదికట్ల సీతారామాంజనేయులు** పంచాయితీ వార్డు సభ్యులు, ద్వారకా తిరుమల
కొల్లి సుబ్బారావు వైసిపి నాయకులు, ద్వారకా తిరుమల	**చిలుకూరి వెంకట మస్తాన్** వైసిపి నాయకులు, ద్వారకా తిరుమల	**ములకాల పెద్దపానకాలు** వైసిపి నాయకులు, ద్వారకా తిరుమల
ములకాల పానకాలు శ్రీకృష్ణమెడికల్స్, ద్వారకా తిరుమల	**నార్ని నాగయ్య** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, రామన్నగూడెం	**జిత్తుక శ్రీనివాసరావు** వైసిపి సేవాదళ్ మండల అధ్యక్షులు, రామన్నగూడెం
మానుకొండ ప్రసాద్ సర్పంచ్ : కోడిగూడెం	**చెలికాని బుల్లియ్య** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కోడిగూడెం	**తాండ్ర చిన్ని** వైసిపి నాయకులు, కోడిగూడెం
చిగురుపల్లి శామ్యూల్ జెడ్.పి.టి.సి : వెంకటకృష్ణాపురం	**యలమర్తి దుర్గాదేవి** వైస్ ఎంపీపీ, వెంకటకృష్ణాపురం	**ఘంటా విఘ్నేశ్వరరావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, వెంకటకృష్ణాపురం
యలమర్తి గాంధి వైసిపి నాయకులు, వెంకటకృష్ణాపురం	**తానికొండ రాము** వైసిపి నాయకులు, వెంకటకృష్ణాపురం	**లక్కాబత్తుల సిద్ధిరాజు** సర్పంచ్ : దొరసానిపాడు
అల్లాడ హరేరామకృష్ణ ఎం.పి.టి.సి : దొరసానిపాడు	**దిర్శిపాం అన్నవరం** వైసిపి ఎస్సీసెల్ మండల అధ్యక్షులు, దొరసానిపాడు	**మద్దిపాటి సోమేశ్వరరావు** ద్వారకా తిరుమల సొసైటీ మాజీ అధ్యక్షులు, దొరసానిపాడు
మానుకొండ రాంబాబు(పండు) వైసిపి నాయకులు, దొరసానిపాడు	**లక్కాబత్తుల ఇమ్మానియేలు** వైసిపి మాస్ లీడర్, దొరసానిపాడు	**మానుకొండ మణి భీమయ్య** సర్పంచ్ : కొమ్మర
మానుకొండ కన్నయ్య ఎం.పి.టి.సి : కొమ్మర	**తాండ్ర సురేష్** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, కొమ్మర	**ముచ్చే కేశవరావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, రాళ్లకుంట
నరం నారాయణరావు సచివాలయ కన్వీనర్, రాళ్లకుంట	**తుమ్మా పోతురాజు** బూత్ కన్వీనర్, రాళ్లకుంట	**పిప్పర జాని** వైసిపి సోషల్ మీడియా మండల కో-కన్వీనర్, రాళ్లకుంట
వసంతాటి లక్ష్మి ఎం.పి.టి.సి : జాజులకుంట	**బలుమూరి రామ్మోహన్‌రావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, జాజులకుంట	**బత్తుల బేబి విజయశేఖర్** సర్పంచ్ : జాజులకుంట
జోనుబోయిన భాస్కరరావు వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, వేంపాడు	**పెద్దిన దిలీప్** సర్పంచ్ : నారాయణపురం	**గాన్నూరి శేషమ్మ** ఉప సర్పంచ్ : నారాయణపురం
కొప్పిశెట్టి గంగ ఎం.పి.టి.సి : నారాయణపురం	**గాన్నూరి వెంకటేశ్వరరావు** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, నారాయణపురం	**దాసరి సుబ్బలక్ష్మి** సర్పంచ్ : పి.కన్నాపురం
సున్న పద్మ ఎం.పి.టి.సి : పి.కన్నాపురం	**అల్లే వెంకటేష్** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు,పి.కన్నాపురం	**కొడుదుల ప్రసాద్** సచివాలయ కన్వీనర్, పి.కన్నాపురం
దాసరి రాంబాబు వైసిపి నాయకులు, పి.కన్నాపురం	**కుక్కల గట్టియ్య** మాజీ సర్పంచ్ : పి.కన్నాపురం	**తోలేటి వెంకట సుబ్బారావు** మాజీ సర్పంచ్ : పి.కన్నాపురం
వామిశెట్టి ఆంజనేయులు వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, గుండుగొలనుకుంట	**సాదనాల రాజా** సచివాలయ కన్వీనర్, గుండుగొలనుకుంట	**మనెల్లి మణి** ఎం.పి.టి.సి : గుణ్ణంపల్లి
ముల్లంగి నీలకంఠరెడ్డి వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, గుణ్ణంపల్లి	**ముల్లంగి భానురెడ్డి** వైసిపి నాయకులు, గుణ్ణంపల్లి	**ముల్లంగి ఈశ్వరరెడ్డి** వైసిపి నాయకులు, గుణ్ణంపల్లి
బాలం వెంకటేశ్వరరావు వైసిపి నాయకులు, గుణ్ణంపల్లి	**వేగి విజయ్** వైసిపి నాయకులు, లక్ష్మీనగర్	**వసంతాటి సుబ్బారావు** బూత్ కన్వీనర్, మహదేవపురం
కేతా సుబ్రహ్మణ్యం సర్పంచ్ : బుట్టాయిగూడెం	**పెండ్యాల విజయ్** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, బుట్టాయిగూడెం	**మల్లిపూడి నాగమణి** వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు, బుట్టాయిగూడెం
బెజవాడ నాగేశ్వరరావు వైసిపి నాయకులు : బుట్టాయిగూడెం	**మామిడిశెట్టి రాంబాబు** వైసిపి నాయకులు : బుట్టాయిగూడెం	**చెలికాని ప్రవీణ్** సర్పంచ్ : మద్దులగూడెం
గంజి మురళి వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, మద్దులగూడెం	**పోల్కంపల్లి అనిల్‌కుమార్** సర్పంచ్ : సీహెచ్.పోతేపల్లి	**పల్లపాటి ధర్మారావు** ఎం.పి.టి.సి : సీహెచ్.పోతేపల్లి
పల్లపాటి బాలస్వామి వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, సీహెచ్.పోతేపల్లి	**మోటేపల్లి రమేష్** వైసిపి గ్రామ కమిటీ కార్యదర్శి, సీహెచ్.పోతేపల్లి	**పల్లి నిర్మలప్రసాద్** సర్పంచ్ : తిరుమలంపాలెం
ఆకుర్తి సత్యన్నారాయణ ఎం.పి.టి.సి : తిరుమలంపాలెం	**యలమర్తి సత్యన్నారాయణ** వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, తిరుమలంపాలెం	**షేక్ మస్తాన్ భాషా** మండల కో ఆప్షన్ సభ్యులు, తిరుమలంపాలెం
భోగరాజు సాయికృష్ణ మండల సచివాలయ కన్వీనర్, తిరుమలంపాలెం	**మిడతా చందు** వైసిపి నాయకులు, తిరుమలంపాలెం	**అద్దంకి లక్ష్మీనారాయణ** గౌడ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు, తిరుమలంపాలెం

మెరిట్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

చాగల్లు: వర్తక సంఘం ఆధ్వర్యంలో చాగల్లులో ప్రతిష్ఠించిన గణనాథుడిని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, రుడా చైర్‌పర్సన్ ఎం.షర్మిలారెడ్డి శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. వారిద్దరూ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వాహకుడు గ్రంధి రాంబాబు పాల్గొన్నారు. కాగా చాగల్లు తెలగా సంఘం ఆధ్వర్యంలోని వినాయక కళావేదికపై ఉత్తమ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

ఇంటర్, 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు బంగారు పతకాలను మంత్రి తానేటి వనిత, నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు, చైర్‌పర్సన్ ఎం.షర్మిలారెడ్డి, యాంకర్ అనసూయ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గంద్రోతు సురేంద్రకుమార్, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వైఎస్సార్ సీపీ మండల శాఖ గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండల రావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, తెలగా సంఘం పెద్దలు పాల్గొన్నారు.



మెరిట్ విద్యార్థికి బంగారు పతకాన్ని బహూకరిస్తున్న మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, రుడా చైర్‌పర్సన్ షర్మిలారెడ్డి, యాంకర్ అనసూయ

సొసైటీల మనుగడకే పెట్రోల్ బంకులు



పిట్టల వేమవరంలో పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

- నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- పిట్టల వేమవరం, ఖండవల్లి గ్రామాల్లో శంకుస్థాపన

పెరవలి: సొసైటీల మనుగడ కోసమే వాటికి పెట్రోల్ బంకులను మంజూరు చేయించామని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని పిట్టల వేమవరం, ఖండవల్లి సొసైటీలకు హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకులు మంజూరయ్యాయి. ఈ రెండు పెట్రోల్ బంకులకు ఆ రెండు గ్రామాల్లో ఎమ్మెల్యే శనివారం వేర్వేరుగా శంకుస్థాపన చేశారు. పిట్టల వేమవరం, ఖండవల్లి గ్రామాలు రెండు చోట్లా సొసైటీలు స్థలాలను సమకూర్చాయి. హెచ్‌పీసీఎల్ నిధులతో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తుంది. ఈ రెండు బంకుల నిర్వహణ బాధ్యతలను ఆయా సొసైటీలు చూస్తాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో కేవలం రెండు పెట్రోల్ బంకుల ఏర్పాటుకు మాత్రమే అనుమతులు వచ్చాయన్నారు. ఈ రెండు బంకులనూ పెరవలి మండలానికే కేటాయించడం విశేషమన్నారు. అక్రమాలకు పాల్పడి నందునే చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లాడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సొసైటీల అధ్యక్షులు మండా తాతారెడ్డి, కుసుమే సూరిబాబు, సర్పంచ్ మండా హైమా చిన్న వెంకట రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రుద్రరాజు వజ్ర పావని, బొకే వెంకటేశ్వర్లు, రవి, కందా వెంకన్న, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు కళాపోషణ వెలకట్టలేనిది



మంత్రి వనితను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, షర్మిలారెడ్డి, నటి, యాంకర్ అనసూయ, ఉత్సవ కమిటీ సభ్యులు

- హోంమంత్రి తానేటి వనిత
- గణపతి నవరాత్ర వేడుకల్లో పలువురు ప్రముఖులకు సన్మానం

చాగల్లు: గణపతి నవరాత్ర వేడుకలను చాగల్లులో ఘనంగా నిర్వహించడమే కాకుండా కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. స్థానిక తెలగా సంఘం చవితి కళా వేదికపై శుక్రవారం రాత్రి రాజకీయ, సినీ, నాటక రంగ ప్రముఖలను ఘనంగా సత్కరించారు. మంత్రి వనిత తన ప్రసంగంలో ఏటా ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహిస్తూ, వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని సత్కరిస్తున్న సినీ దర్శకుడు వీవీ వినాయక్ సోదరులను, తెలగా సంఘాన్ని అభినందించారు.నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో అందరి కుటుంబాల్లో మంచి జరగాలని అకాంక్షించారు.రుడా చైర్‌పర్సన్ ఎం.షర్మిలారెడ్డి మాట్లాడుతూ దర్శకుడు వీవీ వినాయక్, ఆయన సోదరుడు గంద్రోతు సురేంద్రకుమార్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

సందడి చేసిన అనసూయ

కార్యక్రమంలో నటి, యాంకర్ అనసూయ సందడి చేశారు. ఆమెను చూసేందుకు, ఆమెతో ఫొటోలు దిగేందుకు అభిమానులు ఎగబడ్డారు. అభిమానులతో ఉత్సాహంగా ఫొటోలకు ఫోజులిచ్చి వారిని అనసూయ ఉత్సాహ పరిచారు.

ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, రుడా చైర్‌పర్సన్, షర్మిలా రెడ్డి, యాంకర్ అనసూయలను దుశ్శాలువాలు, పూలమాలలతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో బీవీఆర్ కళాక్షేత్రం అధ్యక్షుడు బుద్దా వెంకట రామారావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఊనగట్ల సొసైటీ అధ్యక్షుడు ఆత్కూరి దొరయ్య, ఉత్సవ కమిటీ నిర్వాహకుడు గంద్రోతు సురేంద్రకుమార్, వైఎస్సార్ సీపీ మండల శాఖ గౌరవధ్యక్ష,అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం



నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు ప్రారంభం

దేవరపల్లి: క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలను శనివారం ఆయన దేవరపల్లిలోని ఏఎస్సార్ జెడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బాల, బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. జిల్లాస్థాయిలో నియోకవర్గానికి గుర్తింపు తీసుకు రావాలని ఆయన క్రీడాకారులను కోరారు. హైస్కూలు పీడీ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాల నుంచి 700 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఇక్కడ విజయం సాధించిన విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికవుతారని తెలిపారు. అండర్ -14,17 బాల, బాలికలకు తొమ్మిది క్రీడాంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దేవరపల్లి సర్పంచ్ కడిమి వీరకుమారి, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, హైస్కూల్ హెచ్‌ఎం కె. శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికైంది వీరే..

బాలికల వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికైన వారి వివరాలను ఎస్‌జీఎఫ్ గోపాలపురం నియోజకవర్గ కో -ఆర్డినేటర్ గద్దే చంద్రశేఖర్ వెల్లడించారు. గోపాలపురంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల నుంచి డి.వినీష్, బి. లావణ్య, కె. వర్షిణి, వై. విజయసారిక ఎంపికయ్యారు. జె. జ్యోతి (పల్లంట్ల), ఆర్.చౌశిక, టి.శ్రావణి (రామన్నపాలెం), పల్లంట్ల జెడ్పీ హైస్కూలు నుంచి ఎస్. బుజ్జి, ఎం. సిరి, కె. ఐశ్వర్య ఎంపికయ్యారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, టెన్నికాయిట్, యోగా, త్రోబాల్, అథ్లెటిక్స్ పోటీలకు కూడా జిల్లా జట్లు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు.



గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత
తలారి వెంకట్రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ తలారి వెంకట్రావు గారు
శాసనసభ్యులు, గోపాలపురం
సరహరశెట్టి రాజేంద్రబాబు
వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎ.యం.సి. ఛైర్మన్
శ్రీ గన్నమని వెంకటేశ్వరరావు గారు
గోపాలపురం నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి పరిశీలకులు
సరహరశెట్టి రామచంద్రరావు
(చారిబాబు) ఉపసర్పంచ్
వై.యస్.ఆర్.సి.పి గ్రామ కమిటీ అధ్యక్షులు
గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి అలుపెరగని యోధునిలా క్షణం తీరిక లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం
పరితపిస్తూ గోపాలపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే శ్రీ తలారి వెంకట్రావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు.. మా యర్నగూడెం గ్రామాభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తూ ఎన్నడూ లేని విధంగా మా గ్రామం సస్యశ్యామలం
అవడానికి ... అభివృద్ధిలో పరుగులు పెట్టడానికి.. పారిశుద్ధ్యం ,సంక్షేమం అభివృద్ధి ... ఇలా అన్ని రంగాల్లో మా గ్రామం ప్రగతి పథంలో ముందుకు సాగడానికి
అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న మీకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనములు
గంగవరపు నాగమణి 1వ వార్డు
బొల్లిన రత్నావల్లి 2వ వార్డు
కవులూరి గౌరి కళ్యాణి 3వ వార్డు
పాలకొల్లు కాశీఅన్నపూర్ణ 4వ వార్డు
రేపూరి శ్రీనివాస్ 6వ వార్డు
పుట్టా పాపారావు 7వ వార్డు
రాపాక సత్యనారాయణ 8వ వార్డు
గాడి పెద్దిరాజు 9వ వార్డు
బిరుదుగడ్డ చిన్ని 10వ వార్డు
కలివేదల ఇందిర 11వ వార్డు
బుంగా వీర్రాజు 12వ వార్డు
కట్టా ఆశ 13వ వార్డు
గుడుపూరి రాజు 14వ వార్డు
మల్లా సత్యనారాయణ సచివాలయ కన్వీనర్
తిలా బుచ్చియ్య సచివాలయ కన్వీనర్
కారరాల లక్ష్మీ దుర్గ సచివాలయ కన్వీనర్
ముసుడి మరియమ్మ సచివాలయ కన్వీనర్
జవ్వాది ఆనందరావు సచివాలయ కన్వీనర్
కరూరి వీరభద్రరాజు సొసైటీ డైరెక్టర్
చిటికెన శ్రీనివాస్ సొసైటీ డైరెక్టర్
గుండ రాజు మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు
ఎ.అమ్మిరాజు కార్యదర్శి
బొంతా భరత్ బాబు
సర్పంచ్ - యర్నగూడెం, Ex. డైరెక్టర్ DCMS,
Ex.ఛైర్మన్ - యర్నగూడెం PACS
Ex.MPTC యర్నగూడెం
యర్నగూడెం గ్రామ పంచాయితి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు
వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- హోం మంత్రి తానేటి వనిత
- జేపీసీ కన్వీనర్లు, గృహ సారథులు, నేతలకు సూచన

కొవ్వూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరుతున్న లబ్ధిని ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని హోం మంత్రి తానేటి వనిత గృహ సారథులు, జగనన్న సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులకు సూచించారు. రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నియోజకవర్గంలోని జేపీసీ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ శ్రేణులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. పార్టీలకు అతీతం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత కలిగి వారందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని సూచించారు. మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. ఇప్పటి నుంచే పార్టీ కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి ఎంపీపీలు కాకర్ల సత్యనారాయణ (నారా యుడు), మట్టా వీరాస్వామి, జొన్నకూటి పోసిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, పార్టీ పట్టణశాఖ గౌరవాధ్యక్షుడు నగ్గళ్ల పాటి శ్రీనివాస్, పార్టీ చాగల్లు మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హోం మంత్రి తానేటి వనిత

బ్రిడ్జిపై స్తంభించిన ట్రాఫిక్

నిడదవోలు రూరల్: మండలంలోని సమిశ్రగూడెం గడ్డర్ బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు భారీ వర్షం కురవడంతో వాహనాలు ముందుకు వెళ్లే దారిలేక పోవడంతో శనివారం సంతకు వెళ్లేందుకు ప్రజలు నానా అవస్థలు పడ్డారు. సమిశ్రగూడెం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

దొమ్మేరులో పోషకాహార మాసోత్సవాలు

కొవ్వూరు: పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా దొమ్మేరు -3 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు సామూహిక అన్నప్రాసన చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇండియన్ అమెరికన్ ఫౌండేషన్ సౌజన్యంతో హిందూస్థాన్ యూనీలీవర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ప్రభాత్ పోషణ్ సాధి నాగలక్ష్మి , దొమ్మేరు సర్పంచ్ తానేటి కుమారి,ఇండియన్ అమెరికన్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థినీ ఉత్తమంగా తీర్చిదిద్దాలి

- డీఈఓ అబ్రహం
- పలు పాఠశాలల సందర్శన


సత్యవాడ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న డీఈఓ అబ్రహం

ఉండ్రాజవరం: ప్రతి విద్యార్థినీ ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) ఎస్.అబ్రహం అన్నారు. మండలంలోని కాల్దారి, దమ్మెన్ను ప్రాథమిక పాఠశాలలను, సత్యవాడ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలల రికార్డులను ఆయన పరిశీలించారు. వర్క్‌బుక్‌ల మానిటరింగ్ పూర్తి చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. పూర్తికాని విద్యార్థులతో గురువారం లోగా పూర్తి చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. నాడు-నేడు పథకం కింద సత్యవాడ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న ఆదనపు తరగతి గదుల భవనాన్ని డీఈవో పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో-1 సీహెచ్ సెక్సేనరాజు, ఎంఈవో-2 శారద జ్యోత్స్న, హెచ్ఎంలు పాల్గొన్నారు.

బోధనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

నిడదవోలు రూరల్: విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ ఎస్.అబ్రహం హెచ్చరించారు. మండలంలోని కలవచర్లలోని ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. మూడో తరగతి ఇంగ్లిష్ వర్క్‌బుక్‌లను పరిశీలించిన ఆయన ఆరుగురు విద్యార్థులు వర్క్‌బుక్స్ దిద్దకపోవడాన్ని గుర్తించారు. దీంతో బోధనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడు కేఎస్‌వీపీ కుమార్‌కు మెమో జారీ చేయాలని ఎంఈఓ గణేష్‌ను ఆదేశించారు. అనంతరం నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు.

అలరించిన చిన్నారుల కోలాటం

నిడదవోలు: స్థానిక గణేష్ చౌక్ సెంటర్లోని పూజా గణపతి కుమారస్వామి వారి ఆలయం వద్ద గణపతి నవరాత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దాతలు వాల్మీకి శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి సహకారంతో శుక్రవారం రాత్రి నిర్వహించిన కోలాటం అలరించింది. అదివో.. అల్లదివో శ్రీహరివాసమూ.. కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు అంటూ సాగిన భక్తి గీతాలకు చిన్నారుల చేసిన కోలాటం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కారింకి సాయిబాబు, సరిదే సత్యం, తోలేటి కోటేశ్వరరావు, కారింకి నాగేశ్వరరావు, లక్కంసాని సూర్యారావు, ముప్పనబోయిన గంగాధర్, ఉల్లూరి శ్రీనివాస్, దుళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు.

పోషణ కిట్లు సద్వినియోగం చేసుకోవాలి

గోపాలపురం: ప్రతి గర్భిణి, బాలింత వైఎస్సార్ ఆరోగ్య పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని గోపాలపురం సీడీపీఓ వైబీటీ సుందరి సూచించారు. గోపాలపురం మండలం గుడ్డిగూడెంలో శనివారం గర్భిణులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే వైఎస్సార్ ఆరోగ్య పోషణ కిట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి. పద్మావతి, జేవీ రమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



గర్భిణులు, బాలింతల సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ సుందరి

రైలు ఢీకొని యువకుడి దుర్మరణం

కొవ్వూరు: రైలు ఢీకొని ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు. తాడేపల్లిగూడెం రైల్వే ఎస్సై జి.శ్రీహరిబాబు కథనం ప్రకారం.. వేములూరుకు చెందిన పుచ్చకాయల ప్రవీణ్ కుమార్ (20) డిగ్రీ పూర్తి చేసి, పశువుల మందుల దుకాణంలో పని చేస్తున్నాడు. రోడ్డు కం రైలు వంతెన సమీపాన శనివారం ఉదయం అతడిని గుర్తు తెలియని రైలు ఢీకొంది. ప్రవీణ్ కుమార్ మృతదేహాన్ని రైల్వే ట్రాక్ పక్కన రైల్వే సిబ్బంది గుర్తించి, రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని అతడి బంధువులకు అప్పగించారు.

నేడు వ్యవసాయం దండగ కాదు పండగ

- సుసాధ్యం చేసింది జగన్ ప్రభుత్వం
- నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు
- ఖండవల్లిలో ఆర్బీకే భవనం, రోడ్లు ప్రారంభం

పెరవలి: రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో వ్యవసాయాన్ని దండగ నుంచి పండగ అనే స్థాయికి తీసుకు వచ్చిందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని ఖండవల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత రూ.24.80 లక్షల వ్యయంతో గ్రామంలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ ఏరియాలో రూ.16.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే ఆ గ్రామంలోని రజకుల ఏరియాలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖండవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక అన్నదాతలకు అవసరమైన వ్యవసాయ సేవలన్నీ స్థానికంగానే అందుబాటులోకి వచ్చాయన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జగన్ ప్రభుత్వం అరటి రైతులకు పంట బీమా సాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ సాయం కింద నిడదవోలు నియోజకవర్గానికి రూ.2.57 కోట్లు విడుదల అయితే, అందులో ఒక్క పెరవలి మండల అరటి రైతులకే రూ.1.82 కోట్లు లభించడం విశేషమన్నారు. రైతులకు సకాలంలో సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇవ్వడం తమకు చేత కాదన్నారు. ప్రజలకు ఏది చెబితే అదే చేస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు అన్నారు. అభివృద్ధి పరంగాను, సంక్షేమ పరంగానూ ప్రజలకు అండగా ఉంటున్న జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు కుసుమే సూరిబాబు, ఎంపీటీసీ సభ్యులు రవి, బొకే వెంకటేశ్వర్లు పంతం నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనువాస్, ఏవో మేరీ కిరణ్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఖండవల్లిలో రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

చదువులోనే కాదు.. ఆటల్లోనూ 'శశి' భేష్


వేలివెన్ను 'శశి' క్యాంపస్‌లో విజేతలతో వ్యాయామోపాధ్యాయ బృందం

ఉండ్రాజవరం: నిడదవోలులో ఈనెల 19 నుంచి 21 వరకూ నిర్వహించిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీల్లో శశి వేలివెన్ను విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ శనివారం తెలిపారు. కబడ్డీ అండర్–17 బాలుర విభాగంలో ఎంఎస్ఎస్ చరణ్, ఎల్. రుత్వేశ్ దుర్గ, టి.రామఅర్జున సుభాష్ ఎన్నికయ్యారు. అలాగే కబడ్డీ అండర్–17 బాలికల విభాగంలో బి.జోషిక, ఆర్.హర్షిత, ఖోఖో అండర్–17 బాలికల విభాగంలో ఎ.లలిత స్రవంతి, ఈ.లక్ష్మీ శరణ్య, ఎం.నిమిషా, ఆర్.వారిజా ఎంపికయ్యారు. యోగా అండర్–17 బాలికలు, బాలుర విభాగాల్లో ఆర్.క్రాంతి సిద్ధార్థ, ఏ.ఈశ్వర్, ఎ.ప్రీతి సాయి, ఎం.నిమిషా, ఆర్.వారిజా జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చెస్ అండర్–17 బాలుర విభాగంలో మొదటి స్థానం సాత్విక్, ద్వితీయ స్థానం ఎస్.రుత్విక్, చెస్ అండర్–14 బాలుర విభాగంలో మొదటి స్థానం పి.దేవాదిత్య, అథ్లెటిక్స్ అండర్– 17 బాలుర విభాగం షాట్ పుట్‌లో కె.హర్షవర్ధన్ మొదటి స్థానం, ఆర్. గీతాన్విత్ ద్వితీయ స్థానం సాధించారు. డిస్కస్ త్రో అండర్–17 బాలుర విభాగంలో కె.హర్షవర్ధన్ మొదటి స్థానం, లాంగ్‌జంప్ అండర్–17 బాలుర విభాగంలో యు.సుశాంత్ ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.



30న వర్క్‌షాప్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 30న అధ్యాపకులు, పరిశోధకులకు మేధోసంపత్తి, హక్కులపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు శనివారం తెలిపారు. దీనికి మద్దిపాటి శ్రీనివాస్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తారన్నారు.











రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు వినోద్‌కుమార్


వినోద్‌కుమార్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం నేతల భీమారావు

నిడదవోలు: రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలకు పట్టణంలోని డొక్కా సీతమ్మ మున్సిపల్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి బి.వినోద్‌కుమార్ ఎంపికయ్యాడు. రాజమహేంద్రవరంలోని మున్సిపల్ హైస్కూల్లో శుక్రవారం జిల్లా స్థాయిలో 'చిరు ధాన్యాలు–పోషకాహారం' అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో వినోద్‌కుమార్ ద్వితీయస్థానం సాధించాడు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ నెహ్రూ చేతుల మీదుగా వినోద్‌కుమార్ సర్టిఫికెట్ అందుకున్నారు. జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన వినోద్ కుమార్ త్వరలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలకు ఎంపికైనట్టు డొక్కా సీతమ్మ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం నేతల భీమారావు చెప్పారు. ఉపాధ్యాయుడు బి. ప్రశాంతి ఆ విద్యార్థికి గైడ్‌గా వ్యవహరించారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు


నిడదవోలులో కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ హేనా, సిబ్బంది

నిడదవోలు: మున్సిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని కమిషనర్ కేవీ పద్మావతి అన్నారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం నుంచి అందుతున్న ఈహెచ్ఎస్, ఈఎస్ఐ, ఓహెచ్ఏ, ఈపీఎఫ్ పథకాలపై శనివారం ఆమె అవగాహన కల్పించారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆమె ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో 30 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు వైద్యాధికారి జి.హేనా వైరల్ జ్వరాలు, బీపీ, షుగర్ పరీక్షలు చేసి, వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. పట్టణ పారిశుధ్య పర్యవేక్షకుడు సీహెచ్ ఉదయ్‌కుమార్, స్టాఫ్ నర్సులు స్వరూపరాణి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనాలు

తాళ్లపూడి: వినాయక చవితి ముగింపు వేడుకలను శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, యూత్ కోలాహలంగా ఇప్పటి వరకూ పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనం చేశారు. తాళ్లపూడిలోని పల్లీల పేటలో ప్రతిష్ఠించిన విగ్రహాన్ని, వడ్డీల రామాలయం వద్ద, మెయిన్‌రోడ్డులోని విగ్రహాన్ని, అన్నదేవరపేట తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ట్రాక్టర్లపై తీన్‌మార్ నృత్యాల మధ్య ఊరేగించి గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.



